ప్రజాశక్తి

గురువారం 2 మే 2024 8 పేజీలు





కర్నూలు నంద్యాల

కార్మిక వ్యతిరేకి

మోడీని గద్దె దింపండి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ.గఫూర్ పిలుపు



సిఐటియు జెండావిష్కరణ చేస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కార్మిక వ్యతిరేక ప్రభుత్వమైన మోడీ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో గద్దె దింపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఏ. గఫూర్ కార్మికులకు పిలుపునిచ్చారు. మేడే దినోత్సవం సందర్భంగా కార్మిక కర్షక భవన్‌లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు న్యూసిటీ కమిటీ కార్యదర్శి సాయిబాబా అధ్యక్షతన జరిగిన సభలో ఎంఏ.గఫూర్ మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఓడించడమే మేడే సందర్భంగా కార్మికులు అనుసరించాల్సిన కర్తవమని అన్నారు. పదేళ్ల మోడీ పాలనలో శ్రామిక వర్గం , అన్ని వర్గాల కష్టజీవులు జీవనోపాధిని కనికరం లేని విధంగా దాడులు నిర్వహిస్తున్నదని అన్నారు. 1926లో సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా మార్పు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు. లేబర్ కోడ్లను తీసుకుని రావడం ద్వారా కార్మికులను కట్టు బానిసలుగా మార్చిందని వార్త 3లో

మోడీ పాలనలో

పెరిగిన అసమానతలు

- కార్మికుల ఐక్యతను పాలకులు దెబ్బ తీస్తున్నారు

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ - ఘనంగా నంద్యాలలో మే డే వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దేశంలో పదేళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం అసమానతలు కలిగిన పరిపాలన సాగిస్తుందని, అనేక సర్వేలు అసమానతలు పెరిగిపోయాయని అంతర్జాతీయ నివేదికలు చెబుతున్నాయని సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ అన్నారు. మే డే దినోత్సవాన్ని బుధవారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా సిఐటియు నాయకత్వంలో కార్మిక వర్గం ఘనంగా నిర్వహించారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అసమానతలు, మతోన్మాదం పేరుతో మనషుల మధ్య చీలికలు తెస్తున్నారన్నారు. ప్రజల పైన ధరలు భారాలు, నిరుద్యోగం పెరిగిందన్నారు. ఉపాధి పనులు కల్పించకపోవడంతో దేశంలో పేదరికం పెరిగిపోతుందని చెప్పారు. దేశ సంపదను పెట్టుబడి దారులకు ఆపణంగా అప్పగిస్తున్నారని విమర్శించారు. ఎలక్ట్రోల్ వార్త 3లో



సిఐటియు జెండావిష్కరణ చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ఇవిఎం కనెక్షన్‌పై స్పష్టమైన అవగాహన ఉండాలి

- రిటర్నింగ్ ఆఫీసర్ నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎన్నికల పోలింగ్ సమయంలో ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా పోలింగ్ రోజు నాటికి ఇవిఎమ్ కనెక్షన్ మీద పిఒ లకు, ఎపిలకు స్పష్టమైన అవగాహన ఉండాలని పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, జెఎసి నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. బుధవారం నగరంలోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో సాధారణ ఎన్నికల–2024 నిర్వహణ పై పాణ్యం నియోజకవర్గ స్థాయి పిఒలు, ఎపిఒలకు పాణ్యం నియోజకవర్గ ఆర్ఒ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన పిఒ, ఎపిఒలకు శిక్షణ ఇచ్చామని అన్నారు. ఇవిఎమ్‌లు సరిగ్గా కనెక్ట్ చేయనందున పనిచేయడం లేదనే అపోహలతో కంగారుపడిన సందర్భాలు ఎదురై ఉండొచ్చునని అటువంటి పరిస్థితి మరల రాకూడదనే ఉద్దేశంతో పిఒ



అవగాహన కల్పిస్తున్న రిటర్నింగ్ ఆఫీసర్ నారపురెడ్డి మౌర్య

ఎపిఒలకు హ్యాండ్స్‌ఆన్ ట్రైనింగ్ ఇవ్వడం కోసమే ఈ శిక్షణ అన్నారు. హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ పూర్తిగా ఇవ్వాలనే ఉద్దేశంతో ఇవిఎం మెషిన్ సెట్ మొత్తం ఏర్పాటు చేశామని, వాటి ద్వారా ప్రతి ఒక్కరు ఇవిఎమ్ మెషీన్ కనెక్షన్ ఏ విధంగా చేయాలి, ఏ విధంగా డిస్కనెక్ట్ చేయాలనే విషయాలను పిఒ, ఎపిఓలు సొంతంగా నేర్చుకొని, ఎన్నికల వార్త 3లో

చెక్ పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్/మహానంది

నంద్యాల జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కె.శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం పట్టణ శివారు ప్రాంతాలలోని అయ్యలూరి మెట్ట, మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని ఆంజనేయపురం అంతర్ జిల్లా చెక్‌పోస్టు వద్ద వార్త 3లో




గాజులపల్లి చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేస్తున్న కలెక్టర్

సిపిఎంను గెలిపించండి

- కబ్జాలను ఆపుతాం.. మౌలిక సదుపాయాలు కల్పిస్తాం : సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కర్నూలు నగరాన్ని దౌర్జన్య కారుల నుండి కాపాడుతామని, సిపిఎంను గెలిపిస్తే కబ్జాలను ఆపి, అర్బన్ ప్రాంతంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పాణ్యం అసెంబ్లీ ఇండియా వేదిక సిపిఎం అభ్యర్థి డి గౌస్ దేశాయి ఓటర్లను కోరారు. బుధవారం పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ ప్రాంతంలో సిపిఎం ఎన్నికల ప్రచారాన్ని గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోనీ సూర్యనారాయణ దేవాలయం వద్ద ప్రారంభించారు. బాలాజీ నగర్, విజ్ఞినగర్, శారదనగర్, విద్యానగర్, శ్రీలక్ష్మీ నగర్, రుక్మిణి నగర్ ఏరియాలలో తిరుగుతూ సుత్తి కొడవలి



ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్

నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. డి.గౌస్ దేశాయి మాట్లాడుతూ కర్నూలు నగరంలో పెరిగి అభివృద్ధి అవుతూ వస్తున్న ఈ కాలనీలలో మధ్య వార్త 3లో

వడదెబ్బతో యువతి మృతి



వడదెబ్బతో సంధ్య (22) మృతి చెందిన సంఘటన చాగలమర్రి మండలంలోని పెద్ద బోధనం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.

(వార్త 3లో..)

కార్మిక వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్పండి



గూడూరులో జెండా ఎగుర వేస్తున్న జె.మోహన్ , కార్మికులు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కార్మిక వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్పాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. 138వ మేడేను పురస్కరించుకుని కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో జరిగిన మేడే కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంజిబాబు జెండావిష్కరణ చేసి మాట్లాడారు. నేడు కేంద్రంలో ఉన్న మతోన్మాద బిజెపి దానికి వత్తాసు పలుకుతున్న వైసిపి, టిడిపిలకు బుద్ధి చెప్పాలని అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన పదేళ్లలో అనేక కార్మిక చట్టాలను రద్దు చేయడానికి చట్టాలను రూపొందించారన్నారు. పోరాడి సాధించుకున్న పని గంటల విధానాన్ని మార్పు చేసి 12 గంటలు 14 గంటలు పని చేయించేందుకు సిద్ధమయ్యారు. కనీస వేతనాలు పని భద్రత గ్యారెంటీ లేని విధంగా మార్పు చేశారన్నారు. ఈ పరిస్థితులకు కారణమైన బిజెపి ప్రభుత్వాన్ని దానికి వత్తాసు పలుకుతున్న వైసిపి టిడిపి పార్టీలను మీ అమూల్యమైన ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే ప్రజాతంత్ర వాదులను గెలిపించాలని అన్నారు. గ్రామంలోని రైతు సోదరులు సుంకన్న, ఇస్మాయిల్, వెంకటేష్, శివన్న, నాగన్న, భీమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మండల కార్యదర్శి అంజి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్, గ్రామ కార్యదర్శి కిషన్, డివైఎఫ్ఐ నాయకులు రాము, శివ, సుధాకర్, మనోహర్, శ్రీకాంత్, కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరు,నాగలాపురం,చనుగొండ్ల గ్రామాల్లో 138వ మే డే నిర్వహించారు. గూడూరులో సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్, మండల నాయకులు రాజశేఖర్, వెంకటేశ్వర్లు, చనుగొండ్ల గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మాధవ్ కృష్ణయ్య, సిఐటియు మండల అధ్యక్షుడు గుండప్ప, కోటయ్య నాగలాపురంలో సిఐటియు నాయకులు ఎర్రమల, గ్రామ పెద్దలు సురేష్, గోపాలరెడ్డి, లు జెండాలను ఆవిష్కరించారు.

సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే

మద్దికేర: సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగినట్లు మండల కార్యదర్శి బురుజుల రాముడు తెలిపారు. మద్దికేర, పెరవలిలో సిఐటియు సంఘాలు మేడే కార్యక్రమం నిర్వహించాయి. బురుజుల రాముడు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చిన



మాట్లాడుతున్న ఎం డి అంజిబాబు

కేంద్ర ప్రభుత్వంపై కార్మిక సంఘాలన్ని పాత చట్టాలను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, హమాలీలు, పారిశుద్ధ కార్మికులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సి బెళగల్ : సి.బెళగల్‌లో బుధవారం మేడే వేడుకలు సిఐటియు శాఖా కార్యదర్శులు ఎస్.ఇబ్రహీం, రామాంజనేయులు సమక్షంలో ముఖ్య అతిథులు డివిజన్ నాయకులు మోహన్ చేతుల మీదుగా ఘనంగా జరిగాయి. చికాగో నగరంలో 138 ఏళ్ల కిందట జరిగిన కార్మికుల తిరుగుబాటు నేడు ప్రపంచానికి ఆదర్శమని మోహన్ అన్నారు. హమాలీ మండల అధ్యక్షులు రంగన్న, ఖాజా, కార్యదర్శులు జైలు, సుందర్ రాజు, చిన్న అక్బర్, భాస్కర్, సంటెన్న, చిరంజీవి, తదితర సంఘాలు పాల్గొన్నారు.

వెల్దుర్తి : వెల్దుర్తి సిఐటియు కార్యాలయంలో మేడే సందర్భంగా వెల్దుర్తి మోటార్ వర్కర్స్ యూనియన్, హమాలి వర్కర్స్ యూనియన్,రామళ్లకోట మోటర్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి, కర్నూలు జిల్లా సిఐటియు నాయకులు నాగేశ్వరరావు హాజరయ్యారు. మండల అధ్యక్షుడు రాజు,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

పత్తికొండ: పత్తికొండ సిఐటియు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ , సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం దగ్గర మూడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఐటియు కార్యదర్శి గోపాల్ . జిల్లా నాయకులు చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి సిఐటియు జెండా ఆవిష్కరించారు. సిపిఎం పార్టీ నాయకులు రంగారెడ్డి దస్తగిరి మాట్లాడారు.



సిబెళగల్‌లో మేడే మోహన్



ఓర్వకల్లులో నాయకులు శ్రీధర్



మద్దికెర మేడేలో బురుజుల రాముడు, కార్మికులు

FORMAT C-1

(For Candidate to publish in News Paper, TV)

Declaration about Criminal Cases

(As per Judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court of India in WP. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of the Address of Candidate: **B. JAYANAGESWARA REDDY,**
H.No. : 1-2415-1 T.B.P. Colony,
Yemmignur – 518360, Kurnool District.
Nandyal Dist.Andhra Pradesh

Political Party : **Telugu Desam Party**

Name of the Election : **General Elections to Andhra Pradesh Legislative Assembly, Andhra Pradesh State**

Name of the Constituency : **144 Yemmiganur**

I, B. JAYANAGESWARA REDDY, S/o. **B. Venkata Narayana** a candidate for the above mentioned election declare for public information the following details about my Criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of Case (s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1	A.J.C.J Court Srikalahasthi, Chittoor District.	Cr. No.102/2017, I Town Police Station, Dated 01.05.2017.	Under Investigation	U/Sec 177, R/w 34 IPC Alleged that the accused furnished false information
2	II Addl. District Court, Kurnool, At Adoni.	Crl.R.P. No. 9/2018 Dated 16.07.2018	For hearing.	U/Sec. 506, 499,500, 120-A of IPC & Sec. 66 of I.T. Act. Alleged that the accused done Criminal Intimidation and defamed the complain-ant.
3	IV Addl. J.F.C.M Court, Chittoor,	C.C. No. 197 of 2019 Dated 12.04.2019.	For Cross examination of Petitioner	U/Sec. 138 of N.I. Act The com-plainant alleged that the accused issued two cheques and the same are returned dishonoured hence filed the com-plaint.
4	J.F.C.M Court, Yemmiganur	Cr. No.358/2021, in the Year 2021	Pending	U/Sec. 151 Cr.P.C. Arrest to prevent the commission of cognizable offence
5	IV Additional Judicial First Class Magistrate, Court, Chittoor,	Cr.No. 61/2024, of Chittoor II Town Urban P.S,	Under Investigation	U/Sec. 417, 420, 120b, 193, 194, 467, 468 of IPC, R/w 156 (3) Cr.P.C . Alleged that the Cheated to the Complainant.

Sd/ B. JAYANAGESWARA REDDY,
144 Yemmiganur Assembly Constituency

FORMAT C-1

(For Candidate to publish in news papers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536/2011 (public interest foundation and Ors Vs. Union of India & Anr.)

Name and Address of the Candidate : **BUTTA RENUKA,** W/o Butta Siva Neelakanta, H.No.1/2355-11, Silpa Estate, Near Ayyappa swamy Temple, Yemmiganur 518 360 Kurnool Dist.

Name of the Political Party:- **Yuvajana Sramika Rythu Congress Party**

Name of the Election: **2024 General Elections**

Name of the Constituency: **144 Yemmiganur Assembly**

SI. No.	Pending criminal Cases			Details about the cases of conviction for criminal offences	
	Name of the court	Case No. and status of the case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of the court & Date(s) of order(s)	Description of offences and punishment imposed
1.	Judicial First Class Magistrate court, Kurnool	Crime No. 61/2014 Pending	U/Sec. 171(F) & 188 of IPC	Nil	Nil
2.	Economic Offences Court, Hyderabad	CC 55,58 and 59 of 2016 before Economic Offences Court, Hyderabad	Section 276 CC Income Tax Act, 1961	Nil	Nil

Sd/- BUTTA RENUKA
144 Yemmiganur Assembly

కార్మిక వ్యతిరేకి మోడీని గద్దె దింపండి

మొదటి పేజీ తరువాయి.. అన్నారు. నిరంతరం ఐక్య పోరాటాల ద్వారా మోడీ తెచ్చిన లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్‌ను నిలిపివేయగలిగిందని కొనియాడారు. మోడీ ప్రభుత్వం లేబర్ కోర్టులను రద్దు చేయడానికి నిరాకరించిందని బలమైన ఐక్య పోరాటాల ద్వారా వీటిని సమాధి చేయాలని, అందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేడు బిజెపి ప్రభుత్వం శ్రామిక వర్గంపై భారాలు వేయడమే కాకుండా సమాజాన్ని చీల్చే విధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ప్రజలకు ఉమ్మడి శత్రువు అయిన నయా ఉదారవాద విధానాలపై పోరాడటానికి బదులుగా తమలో తాము పోట్లాడుకునేలా వైషమ్యాలు, విద్వేషాలు సృష్టించడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. లౌకిక రాజ్యాంగాన్ని తారుమారు చేయడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ ప్రాజెక్టు అయిన హిందూ రాష్ట్రస్థాపనకు అది ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్రంగా పని చేయాల్సిన వ్యవస్థలను తన గుప్పెట్లో ఉంచుకొని తన విధానాలకు వ్యతిరేకంగా ఉన్నవారినందరిని అణచి వేసినందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. స్వతంత్ర జర్నలిస్టులను, మేధావులను, విద్యార్థులను, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలను, మానవ హక్కుల నాయకులను, న్యాయవాదులను అరెస్టు చేయడానికి క్రూరమైన చట్టాలు ఉపయోగిస్తుందని అన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్ వెల్లడి ద్వారా అతిపెద్ద కుంభకోణం వెలుగులోకి వచ్చిందని, మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తన కార్పొరేట్ దాతలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను ఎలా రూపొందించిందో క్లుప్తంగా అందరికీ విశదీకరింప చేసిందని అన్నారు. భారతదేశాన్ని మోడీ పాలన నుండి కాపాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ కష్టాలకు మూల కారణం ప్రభుత్వ విధానాలని అన్నారు. ప్రజల కష్టాలు పోవాలంటే ప్రభుత్వం మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు ,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి. నిర్మల, సిఐటియు నగర అధ్యక్షులు నరసింహులు, సిఐటియు నగర నాయకులు మహమ్మద్ రఫీ, సుధాకరప్ప, చలపతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ.గఫూర్

వడదెబ్బతో యువతి మృతి

ప్రజాశక్తి - చాగలమర్రి : వడదెబ్బతో యువతి మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్ద బోధనం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు.. పెద్దబోధనం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన రాజ, శివమ్మ దంపతుల కుమార్తె డొంక సంధ్య (22) వడదెబ్బతో విరేచనాలు, వాంతులతో అస్వస్థతకు గురైయింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అయితే అప్పటికే ఆమె పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు.

మోడీ పాలనలో పెరిగిన అసమానతలు

మొదటి పేజీ తరువాయి.. బాండ్ల ద్వారా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని అన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు పెట్టుబడిదారులు సంపదను పోగేసుకోవటం కోసం జరుగుతున్న యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఆ యుద్ధంలో కార్మికులు ఏకమౌతున్నారని, కమ్యూనిస్ట్ పార్టీలు లేని దేశంలో కూడా కార్మికులు ఏకమై పోరాటాలు చేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.లక్ష్మణ్, కెఎండి.గౌస్, కోశాధికారి వెంకట లింగం, ప్రముఖ న్యాయవాదులు శంకరయ్య, శ్రీనివాసమూర్తి, జిల్లా నాయకులు వి.బాలవెంకట్, రామరాజు, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు శివ, యుటిఎఫ్ నాయకులు గోపాల్ పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీ చౌక్‌లో జరిగిన మేడే వేడుకల్లో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి, పట్టణ అధ్యక్షులు డి.లక్ష్మణ్, కోశాధికారి వెంకట లింగం, హమాలీలు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి.. ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. తనిఖీలు చేసి వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం వుంటే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో స్టాటిస్టికల్ సర్వైవ్ టీమ్ హెడ్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిపిఎంను గెలిపించండి

మొదటి పేజీ తరువాయి.. తరగతి ప్రజలు, ఉద్యోగులు నివాసం ఉంటున్నారన్నారు. ప్రజలంతా ముక్తకంఠంతో చెబుతున్న ప్రధాన సమస్య మంచి నీటి సమస్య అన్నారు. 2004లో సిపిఎం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన ఎంఎ. గఫూర్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి మంచినీటి సమస్యను తీర్చారన్నారు. 2024లో సిపిఎంను గెలిపించాలన్నారు. సంవత్సరం లోపు మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించి శాశ్వతంగా మంచినీటి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కాలనీలలో నివసించే మధ్యతరగతి ప్రజలు, పేదలు, ఉద్యోగులు, తమ నెలవారి జీతాల నుండి దాచుకున్న సొమ్ముతో స్థలాలు కొనుగోలు చేస్తే, వాటిని బినామీ పేర్లతో ఎమ్మెల్యే అనుచరులే కబ్జాలు చేస్తున్నారన్నారు. కబ్జాకోరులు, దౌర్జన్య కారులు, దోపిడీదారుల నుండి కర్నూలు నగరాన్ని రక్షిస్తానని, కొత్త కాలనీలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నగరంలో రోజూమంచి నీరు రావాలన్నా, సమస్యలు పరిష్కారం కావాలన్నా సిపిఎంకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

కార్మిక రాష్ట్ర నాయకుడు జి.ఓబులు, యువజన రాష్ట్ర నాయకులు జి.రామన్న, నాయకులు ఆనంద్ బాబు, జెఎన్.శేషయ్య, సాయిబాబా, గోపాల్, యేసు, నగేష్, ప్రభాకర్, చంద్ర, అబ్దుల్లా, రంగప్ప, రాఘవేంద్ర, గోవర్ధన్, హుస్సేన్, శంకర్, బిసన్న, మస్తాన్ పాల్గొన్నారు.

ఇవిఎం కనెక్షన్‌పై స్పష్టమైన అవగాహన ఉండాలి

మొదటి పేజీ తరువాయి.. పోలింగ్ రోజున ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉంటారన్నారు. ఎన్నికల పోలింగ్ రోజున పూరించాల్సిన 17సి, పిఒ డైరీ, కొత్తగా వచ్చిన పిఒ రిపోర్టుల మీద కూడా ఈరోజు శిక్షణ ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా గ్రీన్ పేపర్ సీల్, పింక్ పేపర్ సీల్, అడ్రస్ ట్యాగ్స్, స్పెషల్ ట్యాగ్స్ లాంటివి ఏవైతే ఉంటాయో, అవి ఎలా ఉంటాయనే విషయం మీ అందరికీ తెలియాలి కాబట్టి వాటికి సంబంధించిన డమ్మీ కాపీస్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా ఇవిఎం మిషన్లపై స్పష్టమైన అవగాహన ఉండాలని పిఒలు, ఎపిఒలకు జాయింట్ కలెక్టర్ తెలిపారు. మే 13న ఎన్నికల పోలింగ్ ఉంటుందని, దాని ముందు రోజు అనగా మే 12 మెటీరియల్ డిస్ట్రిబ్యూట్ చేసిన తర్వాత మెటీరియల్ మొత్తం వచ్చిందో? లేదో? అని ఏ విధంగా చెక్ చేసుకోవాలి, పోలింగ్ కేంద్రానికి వెళ్లిన తర్వాత ఏం చేయాలి, పోలింగ్ కేంద్రం ఏ విధంగా ఏర్పాటు చేసుకోవాలనే వాటి మీద కూడా ఈరోజు శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో కల్లూరు తహశీల్దార్ మునివేలు పాణ్యం నియోజకవర్గంలోని పిఒలు, ఎపిఒలు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం

- ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను హరించివేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు డి హరిప్రియ, ప్రధాన కార్యదర్శి ఎ.రమేష్ బాబులు అన్నారు. బుధవారం నంద్యాల ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ నందు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎల్ఐసి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బి.హరిప్రియ జెండావిష్కరణ చేశారు. అనంతరం ఏ.రమేష్ బాబు మాట్లాడుతూ అంతులేని శ్రమదోపిడికి వ్యతిరేకంగా, 8 గంటల పని దినం కోసం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 1886 మే 1న వీరోచితంగా సమ్మె నిర్వహించిందని, ఈ సందర్భంగా పాలకవర్గం హింసకాండకు పాల్పడటంతో అనేక మంది కార్మికుల అశువులు బాశారని, మరి కొంతమందిని ఉరి తీశారన్నారు. ఆ తర్వాత అమెరికాలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన పోరాటాల ఫలితంగా కార్మిక వర్గం 8 గంటల పని దినం సాధించుకుందని తెలిపారు. ఈ పోరాట సందర్భాన్ని స్మరించుకుంటూ నేడు 138వ అంతర్జాతీయ కార్మిక దినాన్ని పాటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ ఏ.వెంకట రాముడు, కోశాధికారి వీఎస్ఆర్ శుక్ల, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎంవి.శేషగిరిరావు, ఆర్ఎస్ఎల్ రంగారావు, సభ్యులు పాల్గొన్నారు.



ఎల్ఐసి కార్యాలయంలో మే డే వేడుకలు నిర్వహిస్తున్న ఉద్యోగులు

మద్దతు ఇవ్వండి

- యువ నాయకులు ముకుందను మద్దతు కోరిన పంచలింగాల నాగరాజు

ప్రజాశక్తి - ఆదోని

ఎంపీగా తనను గెలిపిస్తే పార్లమెంట్‌లో ఇక్కడి సమస్యలను లేవనెత్తి పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు కోరారు. బుధవారం ఆదోనిలోని వైసిపి నాయకులు, కురువ సంఘం నాయకులైన ముకుందను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకుముందు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజును శాలువాతో ముకుంద సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కురువ సామాజిక వర్గానికి చెందిన తనకు ఎంపీ సీటు ఇచ్చి చంద్రబాబు గౌరవించారని, గెలిచి ఆయనకు అంకితం చేద్దామని కోరారు. ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని తెలిపారు.



ఎంపీ అభ్యర్థి నాగరాజును సన్మానిస్తున్న ముకుంద



మూడోసారి తలపడుతున్న కాటసాని, బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె నియోజకవర్గం నుండి మూడోసారి వైసిపి తరఫున కాటసాని రామిరెడ్డి, టిడిపి తరఫున బిసి జనార్దన్ రెడ్డి తలపడుతున్నారు. నియోజకవర్గంలో ఇరువురి మధ్య పోటీ నువ్వా నేనా అన్న చందంగా మారింది. 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా బిసిజనార్దన్‌రెడ్డి, వైసిపి తరఫున కాటసాని రామిరెడ్డి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో బిసి జనార్దన్ రెడ్డి 17,341 ఓట్లతో కాటసాని రామిరెడ్డిపై విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి కాటసాని రామిరెడ్డి, టిడిపి అభ్యర్థిగా బిసి జనార్దన్ రెడ్డి మరోసారి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో బిసి జనార్దన్‌రెడ్డిపై కాటసాని రామిరెడ్డి 13,384 ఓట్లతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో 28 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నా ప్రధాన పోటీ టిడిపి వైసిపిల మధ్య ఉంది. మూడవసారి టిడిపి, వైసిపి అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే. నియోజకవర్గంలో మూడోసారి ఎవరు జెండాను ఎగరవేస్తారో జూన్ 4న తేలనుంది.



నీతికి, అవినీతికి మధ్య పోరాటం : కోట్ల

ప్రజాశక్తి - ప్యాపిలి

డోన్‌లో జరిగే ఎన్నికలు నీతికి అవినీతికి జరిగే పోరాటమని డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం ప్యాపిలి మండలంలోని చిన్న పూజేళ్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు యాదవ్‌తో కలిసి కోట్ల ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం కోట్ల మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. అయితే తుర్పులింగారెడ్డి ప్రతిరోజు ట్యాంకర్లతో నీళ్లను సరఫరా చేస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తున్నారని. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మురళీకృష్ణ గౌడ్, తొప్పల శ్రీనివాసులు, రాఘవేంద్ర, నాగరాజు, రామ సుబ్బయ్య, రామ్మోహన్ యాదవ్, కృష్ణమోహన్, తొప్పల వెంకటేశ్, ప్రసాద్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, దస్తగిరి, శివ, రమేష్ గౌడ్, విజయ్, జింకల గోపాల్, రామదాసు, శ్రీరాములు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

40 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి చేరిక : తుర్పులింగారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, గిరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త బురుజు గ్రామానికి చెందిన రంగన్న, తలారి మల్లికార్జున, మార్తె పక్కీర, కదిరి రామంజి, వెంకటరాముడుతో సహా 40 కుటుంబాలు వైసిపి నుండి టిడిపి పార్టీలోకి చేరారు.

డోన్ మండలంలో.. : 'డోన్ నియోజకవర్గాన్ని భారీ అభివృద్ధి చేశానని సామాజిక మాధ్యమాల్లో చెప్పుకోవడం తప్ప నీవు చేసిన అభివృద్ధి ఏమీ లేదు' అని మంత్రి బుగ్గనపై టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మండిపడ్డారు. డోన్ మండలం రేకులకుంట, దేవరబండ, మిద్దెపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తాగునీటి ఎద్దడిపై కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి విన్నవించుకున్నారు. నీటి కుళాయిల వద్ద బారులు తీరిన బిందెలను చూపిస్తూ తాగునీరు ఎపుడు వస్తుందో తెలియదని వాపోయారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే మొదటి ప్రాధాన్యత కింద తాగునీటి సమస్య పరిష్కార బాధ్యత తీసుకుంటానని కోట్ల హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మురళీ కృష్ణ, మాజీ ఎంపిపిలు శేషువీ గౌడు, ప్యాపిలి శ్రీనివాసులు, ఆర్కె రాఘవేంద్ర, చిన్నపూజర్ల రంగారెడ్డి, వలసల రామకృష్ణ, టిడిపి ప్యాపిలి, డోన్ మండలాల అధ్యక్షులు వెంకట సుబ్బయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి

టిడిపి హామీలను నమ్మి మోసపోవద్దు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి చెబుతున్న అమలు కాని హామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని కరీంబాగ్, దొరకోట కాలనీలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి, కాటసాని ఓబుల్ రెడ్డి, కాటసాని గణేష్ రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో క్రమ సంఖ్య ఒకటో నెంబర్ మీద ఓటు వేసి ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు నవరత్నాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేసినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99 శాతం తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. 2014 ఎన్నికల్లో 600 హామీలను ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చలేక పోయారని విమర్శించారు. చంద్రబాబు మాయమాటలు, అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి బనగానపల్లె పట్టణంలో జరిగిందని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గం మరింత అభివద్ధి చెందాలంటే 13న జరగబోయే ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బనగానపల్లె మండలంలో.. : వైసిపితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పసుపల, పసుపల తండా, పెద్దరాజుపాలెం, బద్రి నాయక్ తండా, కాలే నాయక్ తండా, చిన్నరాజుపాలెం, చిన్న రాజుపాలెం తాండ, పాతపాడు గ్రామాలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి గారు, వైసిపి నాయకులు పోచా శివా రెడ్డి, మండల కన్వీనర్ సన్నాల జనార్దన్ రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డి, ఎంపీగా పోచ బ్రహ్మానంద రెడ్డిల ఫ్యాన్ గుర్తులకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి, జడ్‌పి చైర్మన్ పాపిరెడ్డి

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

టిడిపి పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మండలంలోని కటికెవానికుంట గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేఇరన మేకల రాముడు, మేకల శ్రీనివాసులు, మేకల శ్రీరామ్, మేకల భాస్కర్, మేకల దస్తగిరి, చాకలి మద్దయ్య, మేకల మనోహర్, మేకల మంజునాథ్, మేకల రవితేజ తదితర 10 కుటుంబాల వారికి బీసీ జనార్ధన్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కొలిమిగుండ్ల మండలం తిమ్మానాయని పేట గ్రామానికి చెందిన నారాయణస్వామి, చంద్ర, చరణ్, ఉసెన్ పీరా, నాకొని పల్లె హాజవాలి, సుల్తాన్, డబ్బా హుస్సేన్ షా, చాంద్, సుభాష్, సుబ్బరాయుడు, మంగలి ఘణ, అబ్దుల్ షాఫీర్, హుసేన్ షా చిన్న డబ్బా తదితర 15 కుటుంబాలు వైసీపీని వీడి బీసీ జనార్ధన్ రెడ్డిపై నమ్మకంతో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో విసుగు చెంది, ఎమ్మెల్యే మీద వ్యతిరేకతతో వైసిపి నాయకులు టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. అందరం సమిష్టిగా పని చేసి, ఈ సైకో పాలనకు అంతం పలికి, బనగానపల్లె గడ్డపై పసుపు జెండా ఎగరవేద్దామని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండలంలో.. కుందూనదిపై రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేసిన 16 నెలల్లో కడతామని ప్రగల్బాలు పలికిన వైసీపీ నాయకులు 3 ఏళ్లయినా కనీసం ఒక ఇటుక ముక్క కట్టిన పాపాన పోలేదని బిసి.జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి విమర్శించారు. కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు, కలుగొట్ల, జోలదారాసి గ్రామాలలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బీసీ ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో బీసీ జనార్దన్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


బిసి.జనార్ధన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

మరోసారి వైసిపిని గెలిపించుకుందాం

- కోట్ల హరిచక్రపాణిరెడ్డి

ప్రజాశక్తి- దేవనకొండ

వైసిపిని మరోసారి గెలిపించుకోవాలని వైసిపి నాయకులు కోట్ల హరి చక్రపాణి రెడ్డి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సోదరుడు వెంకటేష్, జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, నాయకులు మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లుముంబా, దివాకర్ నాయుడు, ప్రేమ్ నాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కొత్తపేట, దేవనకొండ, అలారుదిన్నె, పొట్లపాడు, కుంకునూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయాలన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు షేకమ్మ, మల్లయ్య, సోమశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, కందనాతి రంగన్న, కటికె కృష్ణ, కొత్తపేట బాబు, రామచంద్ర, ఆనంద్, కేశన్న, శంకరయ్య, టోపీ యూసుఫ్ పాల్గొన్నారు.


కొత్తపేటలో మాట్లాడుతున్న కోట్ల హరి చక్రపాణి రెడ్డి

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పుట్టిందే టిడిపి

-బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నాడు ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, నాటి నుండి నేటి వరకు ఆ సామాజిక వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పనిచేస్తోందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక ఎంఎం ఫంక్షన్ హాల్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు పక్కా గృహాలను టిడిపి ప్రవేశపెట్టిందని, మొదటి నుండి ఎస్సీలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయడంలో టిడిపి ముందుందన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇంటి స్థలాల్లోనే ఈ ప్రభుత్వం జగనన్న ఇల్లు కట్టిసున్నారన్నారు. ఒక సెంటు స్థలము కూడా ఈ ప్రభుత్వం కొనలేదని వారు విమర్శించారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఈ ప్రభుత్వం విడుదల చేయలేదని ఒక్క మురికి కాలువ కూడా నిర్మించలేదని వారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గతంలో దళితులకు పంట పొలాలను వారు ఆర్థిక అభివృద్ధి చెందేందుకు ఆర్థిక సహాయాన్ని అందించిందని, ఈ ప్రభుత్వం 27 పథకాలను తొలగించి వేసిందని అన్నారు. ఈ ఎన్నికల్లో తిరిగి టిడిపిని గెలిపించి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు సీఎం చేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు దళిత సోదరులు కలిసి రావాలన్నారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు ఎలీషా, మల్లెల వెంకట్రావు, రవికుమార్, కేశవులు పాల్గొన్నారు.


ఏరాసు ప్రతాప్ రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

నమ్మకం కోల్పోయిన బాబు మేనిఫెస్టో

- ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

తాజాగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కోల్పోయిందని నంద్యాల వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణంలోని 14వ వార్డులో కౌన్సిలర్ ఆళ్లగడ్డ విమలమ్మ, వార్డు ఇన్చార్జి సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో ప్రజల వద్దకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు, అలాగే నంద్యాలలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి కుమారుడు పోచా జనార్దన్ రెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ డాక్టర్ నౌమాన్, దేశం సుధాకర్ రెడ్డి, నూర్ భాషా, కట్టెల రామసుబ్బయ్య, చిప్పగిరి ప్రసాద్, మల్లికార్జున, జిక్రియా, శంకర్ గౌడ్, జాకీర్, జాకీర్, వలి, వార్డు మాజీ వాలంటరీలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయం

- మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం మామిదాలపాడు, మునగాలపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మణి గాంధీ, వైసిపి కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఇంటింటి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగనన్న మాట ఇచ్చినాడంటే తప్పబోడని, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాడని తెలిపారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌దని అన్నారు. జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో ద్వారా పేద ప్రజలకి మరింతగా మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు.. కోడుమూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకెళ్తామని అన్నారు. చంద్రబాబు మాటలను ఎవరు నమ్మొద్దని, గతంలో కూడా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. రానున్నది మళ్ళి జగన్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.. కోడుమూరు ఎప్పటికీ వైసిపి అడ్డా అన్నారు. ఈనెల 13న జరిగే ఎలక్షన్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఎంపీ అభ్యర్థి బివై రామయ్యను గెలిపించాలని కోరారు. సాయంత్రం ఉల్చాల ,రేమట గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఇక్కడ కుడా చైర్మన్‌కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఆదిమూలపు సతీష్, ఎంపిపి డి.వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



రిజర్వాయర్లను పూర్తి చేస్తాం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి- ఆలూరు

పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్లను పూర్తి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి తెలిపారు. బుధవారం మండలం లోని పెద్దహోతూరు, మొలగవల్లిలో సమావేశంలో ముఖ్య అతిథులుగా కర్నూలు పార్లమెంట్ పరిశీలకుడు గోరంట్ల మాధవ్, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, జెసిఎస్ కో ఆర్డినేటర్ సురేంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. అభివృద్ధి పనులు చేపడుతూనే సంక్షేమ పథకాలు అందజేస్తున్న వైసిపి ప్రభుత్వానికి మరోసారి అధికారం చేపట్టడం ఖాయమని తెలిపారు. అనంతరం విరుపాక్షి సమక్షంలో పెద్దహోతూరులో 30 కుటుంబాలు, మొలగవల్లిలో 40 కుటుంబాలకు వైసిపిలో చేరాయి. కోట్ల హరి చక్రపాణి రెడ్డి, మల్లికార్జున రెడ్డి, మండల కన్వీనర్ ఈరన్న, కో కన్వీనర్ వీరేష్ పాల్గొన్నారు.


పెద్దహోతూరులో మాట్లాడుతున్న విరుపాక్షి


ప్రచారం నిర్వహిస్తున్న టిజి.భరత్

టిడిపి గెలిస్తే వ్యాపారాలు పెరుగుతాయి

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలులో తాను ఎమ్మెల్యేగా గెలిచి, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక అందరి వ్యాపారాలు పెరుగుతాయని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టి జి భరత్ అన్నారు. నగరంలోని 12వ వార్డులోని రాధాకృష్ణ థియేటర్, డబరా ప్రాంతంలో టిజి భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందించి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. కంపెనీలు రావడం వల్ల ప్రజలకు జీవనోపాధి లభించడంతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. తమ ప్రభుత్వంలో ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. గౌండా, సెంట్రింగ్ పనులు చేసుకునే వారందరికీ పనులు పెరుగతాయని పేర్కొన్నారు. టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, దళిత జెఎసి చైర్మన్ బొల్లెద్దుల రామకృష్ణ, వార్డు ఇంచార్జీలు చిన్నమ్మ, క్లస్టర్ ఇంచార్జి ఈశ్వర్, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

ఘనంగా నూర్ బాష సింహగర్జన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక

రాష్ట్ర నూర్ బాషా (దూదేకుల) ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బాబు ఫంక్షన్ హాలులో నూర్ బాష దూదేకుల సింహగర్జనను ఘనంగా నిర్వహించారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక హాజరై మాట్లాడారు. నూర్ బాషా దూదేకుల కోసం ఓ కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేస్తామన్నారు. దూదేకుల కులాన్ని కులం పేరుతో ఎవరైనా విమర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా జిఒ తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈనెల 13న జరిగే పోలింగ్‌లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. దూదేకుల సంఘం నాయకులు మన్సూర్ అహ్మద్, రాజాచాంద్, చైతన్య ఖాసీం, టెలిఫోన్ నబిరసూల్, సిరాలదొడ్డి ఖాజా, మాబు హుస్సేన్, ఇర్ఫాన్, సికిందర్, బద్రుల్, మధు, డిష్ మాబు, గఫూర్, మస్తాన్ పాల్గొన్నారు.

తిమ్మాపురం, కూలూరులో బుట్టా రేణుక రోడ్ షో

మండలంలోకి కె.తిమ్మాపురం, టిఎస్.కూలూరు గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, వైసిపి నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, వీర శైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వై.రుద్రగౌడ్ చేపట్టిన రోడ్ షోకు విశేష స్పందన లభించింది. వైసిపి మండల అధ్యక్షులు బిఆర్.బసిరెడ్డి, సోగనూరు భీమిరెడ్డి, ఎంపిపి కేశన్న పాల్గొన్నారు.

జగన్ ప్రభంజనాన్ని సృష్టిస్తాడు

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం


మాట్లాడుతున్న బాలనాగిరెడ్డి

త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలిచి ప్రభంజనాన్ని సృష్టిస్తారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాల నాగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాత్రికి, లింగాలదిన్నె, అగసలదిన్నె, దోమలదిన్నె, బాపురం, ఈర్లదిన్నె, రౌడూరు, ఉపరహాలు, కుంటనహాలు, బదినేహాలు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని తెలిపారు. ఆ సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మరోసారి జగన్మోహన్ రెడ్డి పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మంత్రాలయం ఎమ్మెల్యేగా తనను, కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. వైసిపి నాయకులు దేశాయ్ ప్రహ్లాద చారి, దాట్ల కృష్ణంరాజు, లక్ష్మి రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎంపిపి అమ్రేష్, జడ్‌పిసి రాధా ప్రియదర్శిని, వైస్ ఎంపిపిలు బుజ్జి స్వామి, లిఖిత, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, రామన్న గౌడ్, ఏకం రెడ్డి, బసవ ప్రభు, చెన్నప్ప, సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, పాండురంగ రెడ్డి, గురునాథ్ రెడ్డి, శివరాం, తోవి నర్సప్ప, బసన్న గౌడ్ పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీవీ

టిడిపితోనే చేనేతల అభివృద్ధి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

చేనేతల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి అభ్యర్థి డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన మాస్టర్స్ వీవర్స్ (చేనేత విభాగం) ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. టిడిపి, తమ తండ్రి కీర్తిశేషులు బీవీ.మోహన్ రెడ్డి, తాను చేనేతల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ కల్పిస్తామన్నారు.

టిడిపిలోకి 200 కుటుంబాలు

మండలంలోని ఏనుగుబాల, కడివెల్ల, గోనెగండ్ల మండలం గంజిళ్ల, ఎన్నెకండ్ల గ్రామాలకు చెందిన 200 కుటుంబాలు టిడిపి అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరాయి. వారికి పార్టీ కండవాలు కప్పి ఆహ్వానించారు. టిడిపి గెలుపు కోసం, బీవీ నాయకత్వంలో పనిచేసేందుకు టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు.

మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మిస్తాం

ప్రజాశక్తి - ఆదోని

గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తోందని, మరో ఎస్ఎస్ ట్యాంకు నిర్మిస్తానని ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ తెలిపారు. బుధవారం మండలంలోని కడితోట గ్రామంలో తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న మహిళల వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకున్నారు. మండలంలోని ఇస్వీ, కడితోట, జి.హోసల్లి గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మేనిఫెస్టోను వివరించారు. కాంగ్రెస్ నాయకులు దిలీప్ ఢోకా, హుస్సేనప్ప యాదవ్, ఫరూక్, మారుతి రావు, సాయినాథ్, సుంకన్న, సిపిఎం నాయకులు పిఎస్.గోపాల్, రామాంజనేయు లు, తిక్కప్ప, రామాంజనేయులు, బాష, సిపిఐ నాయకులు కు.అజయ్ బాబు, కల్లుబావి రాజు, మెకానిక్ వలీ, కుమార్ స్వామి, లక్ష్మీనారాయణ, షేక్షావలీ, అర్షద్, భీమన్న, ఎంకన్న, హుస్సేని, గంగన్న పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న రమేష్ యాదవ్

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని సజ్జలగూడెం, దేవరబెట్ట, జంపాపురం గ్రామాల్లో మాజీ సర్పంచులు అనంతసేనారెడ్డి, బసప్ప, మాజీ ఎంపిటిసిలు బసవరాజు, చిదానంద, రాముడు, డానియల్, చాకలి గోపాల్, మండల అధ్యక్షులు జ్ఞానేష్ అధ్యక్షతన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈసారి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాఘవేంద్ర రెడ్డి గెలుపు ఖాయమన్నారు. వైసిపికి తగిన బుద్ధి చెబుతామన్నారు. టిడిపి నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, అయ్యన్న, నర్సిరెడ్డి పాల్గొన్నారు.


కోసిగిలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- టిడిపి నాయకులు సురేష్ నాయుడు

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని టిడిపి నాయకులు సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, టిప్పు సుల్తాన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కామవరం, ఉరుకుంద గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి అభ్యర్థులను గెలిపిస్తే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డిని, కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజును గెలిపించాలని కోరారు. సతీష్ నాయుడు, స్టోర్ సిద్ధప్ప, రాజానందు, తిక్కయ్య, నబీ, రంగస్వామి, నరసప్ప పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఘనంగా మేడే వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా రెపరెపలాడిన ఎర్ర జెండా

ప్రజాశక్తి - విలేకరులు

ఆత్మకూర్ : పెట్టుబడుదారి విధానానికి, శ్రమదోపిడికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలు నిర్వహించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్, పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్‌లు పేర్కొన్నారు. 138వ మేడే సందర్భంగా ఆటో, హమాలీ యూనియన్‌ల దగ్గర 10 కేంద్రాలలో సీఐటీయు జెండావిష్కరణలు చేశారు. సీఐటీయు నాయకులు సురేంద్ర, జబివుల్లా, సద్దాం, మల్లయ్య, పుల్లయ్య, చాంద్, పరమేష్, సత్య నారాయణ, వలి, సి. వెంకటేశ్వర్లు, సుబయ్య, రామ్ బాబు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సున్నిపెంటలోని స్థానిక భగత్ సింగ్ కాలనీలో ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం, వై.శీను పాల్గొన్నారు. అలాగే సున్నిపెంట కాలనీలోని సిఐటియు కార్యాలయం దగ్గర మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు అధ్యక్షత జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న జెండావిష్కరణ చేశాఉరు. మండల నాయకులు యం.మల్లికార్జున, శ్రీశైలం లోడింగ్ అన్ లోడింగ్ హమాలీ వర్కర్లు, భవన నిర్మాణ సంఘం కార్మికులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** స్థానిక మెయిన్ బజార్‌లోని చావడి వద్ద సిఐటియు మండల అధ్యక్షులు గుత్తి నర్సింహులు ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని సివిల్ సప్లై వద్ద కూరగాయల మార్కెట్లో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జెవి సుబ్బయ్య, ఆటో యూనియన్ నాయకులు దస్తగిరి, శీను, నగేష్, కార్మిక సంఘం నాయకులు బషీర్, బాలరాజు, బాలుడు, నాగేంద్ర, కార్మికులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలో తొమ్మిది సెంటర్లలో మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి పీ , ఫకీర్ సాహెబ్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు బెస్తరాజు, కేవీ మదిలేటి, సంపంగి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, నాగన్న, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, బుల్లెద్దుల ఏసేపు, ఆకుల రాము, ఏసన్న, నరసింహులు, గంధం హుస్సేనమ్మ, మద్దమ్మ, టాటా మ్యాజిక్ ఆటో వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** బండి ఆత్మకూరు, ఏ.కోడూరు గ్రామాల్లో సిఐటియు, వ్యకాసం అధ్యక్షతన మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఎం సీనియర్ నాయకులు రామచంద్రుడు, సిఐటియు నాయకులు రతమయ్య, వ్యకాసం కార్యదర్శి డేవిడ్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్యామల, ఆనందమ్మ, వెంకట రమణమ్మ, భవన నిర్మాణ సంఘం నాయకుడు చాంద్ బాషా పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరంలో మేడే వేడుకలను ఆటో యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు జరుపుకున్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాల వెంకట్ జెండావిష్కరణ చేశారు. ఆటో యూనియన్ నాయకులు గంగయ్య, అప్సలం, ముసలయ్య, పెద్ద లాల్, పుల్లయ్య, హుస్సేన్, నరసింహ దేవరాజ్, మాబు, ఓబులేష్, మహమ్మద్, బుజ్జి, శివ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల :** లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే కార్యక్రమంలో అమత ఎంటర్ప్రైజెస్‌లో గత 16 సంవత్సరాలుగా పని చేసిన మల్లికార్జున, కుమార్‌ల సేవలకు గుర్తింపుగా వారిని సత్కరించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, జోన్ చైర్మన్ చంద్రమోహన్,కార్యదర్శి



ఆత్మకూరులో సిఐటియు జెండాను ఎగురవేస్తున్న జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం



బేతంచెర్లలో సిఐటియు జెండాను ఎగురవేస్తున్న నాయకులు

సోమేశుల నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** పట్టణంలోని బేతంచర్ల లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో, అంగళ్ళ బజారు, హమాలి వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆఫీసు నందు, ఆర్ఎస్ రంగాపురం గ్రామం రైతు కాటా లోడింగ్ అన్లోడింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్ రహమతుల్లా, బి రామాంజనేయులు ఆధ్వర్యంలో జెండావిష్కరణలు చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **పాములపాడు :** మండలంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు మండల కేంద్రమైన పాములపాడులో, లింగాల గ్రామంలో జెండాను ఆవిష్కరించారు. ఎస్సార్ వెంకటేశ్వర్లు జండా ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు బి రామేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి సామన్న, నాయకులు వెంకటేశ్వరరావు మాట్లాడారు. **ఆత్మకూరు :** పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు విజయ్ కుమార్, నాగన్నల ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ పాండురంగ నాయక్, డిఓ ల సంఘం సెక్రటరీ జగన్నాథరాజు, ఎంప్లాయిస్ అసోసియేషన్ ట్రెజరర్ జేబీవుల, సభ్యులు ప్రవీణ్, లియాఫీ జోనల్ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీం, ట్రెజరర్ రాంబాబు పాల్గొన్నారు. **మహానంది :** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వ్యకాసం మండల అధ్యక్షుడు కోటకొండ బాష ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజులపల్లె జయరామ్, సిపిఎం సభ్యులు రమణ, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. **మిడుతూరు :** మిడుతూరు బస్టాండు ఆవరణంలో జరిగిన మే డే వేడుకల్లో సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా నాయకులు జి.నాగమణి, వ్యకాసం నాయకులు ఓబులేసు, రామకృష్ణ, రైతు సంఘం నాయకులు శివ రాముడు, రైతులు మద్దయ్యలు పాల్గొని మాట్లాడారు. ఆటో, మధ్యాహ్న భోజన, స్వచ్ఛభారత్ తదితర కార్మికులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** కొత్తపల్లిలో వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు సిఐటియు మండల కార్యదర్శి ఎన్ దాసు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. సిఐటియు, రైతు సంఘం, వ్యకాసం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. **గడివేముల :** గడివేములలో మేడే వేడుకలను ఆటో యూనియన్, హమాలీ వర్కర్లు ఆధ్వర్యంలో డ్రైవర్లు ఘనంగా జరుపుకున్నారు. నాయకులు సామన్న, రాజు, గోకర్ సాహెబ్, ధను, మరియు హమాలి కార్మికులు చిన్నాన్న, మహేంద్ర పాల్గొన్నారు.

ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి ఆదోని

మేడే స్ఫూర్తితో ప్రపంచీకరణ, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు కోరారు. బుధవారం మేడే సందర్భంగా ఆదోనిలోని సుందరయ్య భవన్ ఆవరణంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పిఎస్.గోపాల్ అధ్యక్షతన జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల్లో సంఘటిత, అసంఘటిత కార్మికులకు రెగ్యులర్ చేసి, కనీస వేతనం, గ్రాట్యుటీ, పింఛను, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిఐటియు పట్టణ అధ్యక్షులు తిప్పన్న, మండల కార్యదర్శి వీరారెడ్డి, నాయకులు వీరన్న, మహానంది రెడ్డి, తిక్కప్ప, రామాంజనేయులు, మాబాష, నాగరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు అజీమ్ ఖాన్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వీరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెర్నేకల్ సిపిఎం కార్యాలయం దగ్గర కెపి.రాముడు, తెర్నేకల్ యూనియన్ వద్ద సుధాకర్, దేవనకొండ హమాలీ యూనియన్ దగ్గర నాగేష్ జెండా ఆవిష్కరించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీర శేఖర్, సిఐటియు మండల కార్యదర్శి అశోక్, తెర్నేకల్‌లో సర్పంచి అరుణ్ కుమార్, మాజీ సర్పంచి రాజన్న, ప్రజా సంఘాల నాయకులు మహబూబ్, శ్రీరాములు, బాషా, బజారి, పరమేష్, శ్రీనివాసులు, రాముడు, లోకయ్య, లింగన్న, రవి, ఏలియా, దేవనకొండ యూసుఫ్ బాషా, పాండు, మహేంద్ర, నాగేంద్ర, బలరాముడు పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని రాఘవేంద్ర సర్కిల్ ఉన్న జెండాను ఎగురవేశారు. సిఐటియు నాయకులు హెచ్.జయరాజు, నాయకులు టి.ప్రాణేష్, డి.ఆంధ్రయ, పంచాయతీ కార్మికులు ప్రసంగి ప్రకాశం, భీమేష్, మారెప్ప పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని సోమప్ప సర్కిల్‌లో 200 మంది మున్సిపల్ కార్మికులతో కలిసి జెండాను ఆవిష్కరించి, అనంతరం సభ నిర్వహించారు. పట్టణంలోని సోమప్ప సర్కిల్, బైపాస్ రోడ్, ఎన్‌టిఆర్ కాలనీ, విద్యుత్ కార్యాలయం, శివ సర్కిల్, గోనెగండ్ల ఆటో సెంటర్, కనకవీడు ఆటో సెంటర్, గూడూరు ఆటో సెంటర్, సుందరయ్య భవన్ కేంద్రాల్లో జెండాను ఆవిష్కరించారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి.గోవిందు, బి.రాముడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇస్మాయిల్, నాగరాజు, రంగస్వామి, ఆరిఫ్, ఖాజా, రామాంజని, పల్లంరాజు, లక్ష్మీనరసయ్య, రాముడు, వలీ, సోగనూరు సెంటర్ నుంచి రాజు, కర్రన్న, అబ్దుల్లా, సురేష్, ఎన్‌టిఆర్ కాలనీ నుంచి కృష్ణ, చంద్ర, యుఇఇయు నాయకులు రమేష్, మహానంది, ప్రవీణ్, కర్రెన్న, గోపాల్, రాజు, కృష్ణ, గౌడ్, రమేష్, షబ్బీర్, దాసు పాల్గొన్నారు. **చిప్పగిరి**లోని అంబేద్కర్ సర్కిల్‌లో ఎఐటియుసి ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఎఐటియుసి మండల అధ్యక్షులు రాముడు, రైతుసంఘం నాయకులు ఎంకన్న, రవి, సోము, భాస్కర్, తిమ్మాపురం గోవిందరాజులు, బసవరాజు పాల్గొన్నారు. **హోళగుంద** బస్టాండ్‌లో సిఐటియు మండల కార్యదర్శి సి.నాగరాజు అధ్యక్షతన మేడే నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సిపిఎం మండల కార్యదర్శి కట్టప్ప చేతుల మీదుగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. హమాలీలు రాముడు, వన్నూరు ఉలిగయ్య, నాగప్ప, ఈరన్న, రామాంజి, నగేష్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో, హమాలీ, పంచాయతీ, కెవిపిఎస్ కార్మికులు మేడే సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. గోనెగండ్ల బస్టాండ్ ఆవరణంలో సిఐటియు నాయకులు బతకన్న జెండాను ఆవిష్కరించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్, సిఐటియు నాయకులు బతకన్న, మునెప్ప, నబీ, నరసింహులు పాల్గొన్నారు. **నందవరం**లోని రాయచోటి గ్రామంలో సిపిఎం, రైతుసంఘం ఆధ్వర్యంలో మేడే సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రాయచోటి ఆటో స్టాండ్ దగ్గర సిపిఎం మండల నాయకులు దేవిపుత్ర జెండాను ఆవిష్కరించారు. రైతుసంఘం నాయకులు స్వామి దాసు, ఎల్లేష్, నల్లన్న, బతకన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం దగ్గర యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు ఎస్.దేవసహాయం ఆవిష్కరించారు. దేవసహాయం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి.కౌలన్న, వై.రామాంజనేయులు, సీనియర్ నాయకులు రాఘవేంద్ర, మల్లారి నాగరాజు, జి.బాబు, జ్ఞానప్రకాష్, ఎం.హనుమంతు, నాయకులు ఎం.రాజు, ఎంటి.రామకృష్ణ, హనీఫ్, వినోద్ కుమార్, బుగ్గ నాగరాజు, శైలజారాణీ, దేవమణెమ్మ పాల్గొన్నారు.



ఆదోనిలో జెండాను ఆవిష్కరిస్తున్న రాధాకృష్ణ, వెంకటేశులు



ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

సంక్షేమంతో పాటు అభివృద్ధి

- వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

వైసిపి ప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేశామని, అభివృద్ధి చేసే వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవాలని వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని చింతకుంట, పల్లెపాడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. చింతకుంట వయా పల్లెపాడు మాలపల్లి వరకు 30 ఏళ్ల నుంచి కంకర తేలిన రోడ్డుతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రత్యేక చొరవతో నెలలోపే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎంపిపి పెండేకల్లు ఈరన్న, వైస్ ఎంపిపి లక్ష్మి, చింతకుంట సర్పంచి నరసప్ప గారి పద్మ, బెట్టన్న గౌడ్, శ్రీనివాసరెడ్డి, మహంతేష్ స్వామి, జగదీష్ స్వామి, కోసిగయ్య, ఈరన్న, వెంకటేష్, చింతలయ్య, లంకా రెడ్డి, నరసయ్య, నరసింహులు పాల్గొన్నారు.

8 ఏళ్ల బాలికపై అత్యాచారం

- చిప్పగిరి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని రామదుర్గం గ్రామంలో బుధవారం 8 ఏళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన నాగరాజు అత్యాచారం చేసినట్లు బాధితరాలు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహ్మద్ రిజ్వాన్ బుధవారం తెలిపారు. మండలంలోని రామదుర్గం గ్రామానికి చెందిన బండారి జాషువా, జయలక్ష్మి దంపతుల రెండో కుమార్తె మూడో తరగతి చదువుతున్నారు. బుధవారం ఉదయం 9.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో అదే గ్రామానికి చెందిన నాగరాజు మైనర్ బాలిక చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు పెట్టి అత్యాచారం చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎస్ఐ మహ్మద్ రిజ్వాన్‌ను వివరణ కోరగా... బాధితుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, వైద్య పరీక్షలు నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. నిందితుని పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వైసిపి యూత్ మండల అధ్యక్షులుగా పెద్దన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

వైసిపి యూత్ మండల అధ్యక్షులుగా చిప్పగిరికి చెందిన తనను బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి, వైసిపి కన్వీనర్ జూటూరు మారయ్య సమక్షంలో ఎన్నుకున్నట్లు కొండా పెద్దన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి పెద్దలు తనను మండల యూత్ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి విజయానికి కృషి చేస్తామని చెప్పారు.



పిఒలు, ఎపిఒలు సిద్ధం కావాలి



ఆల్ట్రాసౌండ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ వెంకటరంగారెడ్డి

జిజిహెచ్‌లో అల్ట్రా సౌండ్ మిషన్ ఏర్పాటు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నెఫ్రాలజీ విభాగంలో ఏర్పాటుచేసిన అల్ట్రాసౌండ్ మిషన్ ను ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి ప్రారంభించారు. డాక్టర్ వి. వెంకటరంగా రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని నెఫ్రాలజీ విభాగంలో అల్ట్రాసౌండ్ మిషన్లను ప్రారంభించి రోగులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలోని కిడ్నీ పేషెంట్లకు రీనల్‌బయాప్సీ, సిఎపిడి క్యాథ్రైజేషన్, కిడ్నీ మార్పిడి, పర్మ్ క్యాథ్రైజేషన్, జుగులార్ క్యాథ్రైజేషన్ ఇలాంటి పేషెంట్లకు అల్ట్రాసౌండ్ మిషన్ చాలా ఉపయోగపడనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని నెఫ్రాలజీ విభాగంలో కిడ్నీ పేషెంట్లకు అత్యవసర సమయాల్లో స్కానింగ్ చేసే సదుపాయం ఉంటుందని తెలిపారు.ఆస్పత్రిలోని నెఫ్రాలజీ విభాగపు వైద్యులు, నెఫ్రాలజీ విభాగానికి సహాయ సహకారాలు , వైద్య పరికరాలు అందజేసినందుకు అడిషనల్ డిఎంఇ సూపరింటెండెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నెఫ్రాలజీ విభాగపు వైద్యులు డాక్టర్ సోమ అనంత్, డాక్టర్ వెంకటపక్కి రెడ్డి, డాక్టర్ శ్రీధర్ శర్మ, పిజిలు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం


ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది 10వ తరగతి, ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కోసం ఈ నెల 10 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కె.కిష్టన్న ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పత్తికొండ శ్రీనివాసులు, ఎంకె.రంగస్వామి లు తెలిపారు. బుధవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె. రంగస్వామి మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాలోని 10 వ తరగతి , ఇంటర్ రెండవ సంవత్సరం లో అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థిని, విద్యార్థులు వారి మార్కుల జాబితాను మొబైల్ నంబర్స్ 9032741194, 9440756199 లకు ఈ నెల 10 వ తేదీలోపు వాట్సాప్ చేయాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, జిల్లా ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, కత్తి శంకర్, టి.ఉరుకుందు, సహాయ కార్యదర్శి కె.దేవేంద్ర, జిల్లా కోశాధికారి కెసి.నాగన్న, నగర సంఘం అధ్యక్షులు తవుడు శ్రీనివాసులు జిల్లా నాయకులు బిసి.తిరుపాలు,పెద్దపాడు ధనుంజయ, హరిదాసు, పుల్లన్న, కె.నాగయ్య, జి.ఎల్లయ్య పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి సర్పంచిగా అన్వర్ బాష

ప్రజాశక్తి-తుగ్గలి

మండల పరిధిలోని రాతన గ్రామ పంచాయతీకి ఇంచార్జి సర్పంచిగా అన్వర్‌బాష బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సర్పంచి రాచప్ప అనారోగ్య కారణాలవల్ల దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో జిల్లా ఉన్నతాధికారులు ఉపసర్పంచి అన్వర్ బాషకు ఇన్చార్జి సర్పంచిగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన అన్వర్ బాష మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో, స్థానిక వైసిపి నాయకులు మోహన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డిల సహకారంతో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శివ పాల్గొన్నారు.



- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - మంత్రాలయం : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పిఒలు, ఎపిఒలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. బుధవారం స్థానిక టిటిడి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ఎన్నికల నిర్వహణకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, విద్యుత్ ఇతర అంశాలపై చర్చించారు. ఈనెల 13న జరిగే ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవిఎం రెండో రాండమైజేషన్ కార్యక్రమంలో పాల్గొని సూచనలు చేశారు. అసిస్టెంట్ ట్రెయినీ కలెక్టర్ చల్లా కల్యాణి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీ, ఎఇఆర్‌ఒలు శ్రీధర్ మూర్తి, మురళీ, సురేష్, ఇడిటి గురురాజరావు, డిటి.రాఘవేంద్ర పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కార్మిక హక్కులను కాలరాస్తున్న పాలకులు

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె బాబురావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కార్మికుల చట్టాలను, హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. బాబురావు విమర్శించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు బి.బతుకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాబురావు మాట్లాడారు. కార్మికుల ఐక్యతకు కార్మికుల సమస్యలపై పోరాడే సంఘం కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్‌టియుసి అని అన్నారను. కార్మికుల సమస్యలపై పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికలలో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే మనందరి ఆశయమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ అమలు , విభజన చట్టంలో ఇచ్చిన హామీలను పరిష్కరిస్తారని, అన్ని సంఘాలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. ముందుగా జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఐఎన్‌టియుసి పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వక్తలు ప్రసంగించారు. అనంతరం అన్ని సంఘాల నుండి కమిటీ తీర్మానించిన నాయకులను సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కర్నూల్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి షేక్ జిలాని బాష, మాజీ జడ్పీ చైర్మన్ బండారు భాస్కర్, డిసిసి గౌరవాధ్యక్షులు ఉండవల్లి వెంకటన్న, డిసిసి ప్రణాళిక కమిటీ చైర్మన్ ఎస్ రామస్వామి, డిసిసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ పిజి. నరసింహులు యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్, డిసిసి ప్రధాన కార్యదర్శులు షేక్ నవీద్, కె.సత్యనారాయణ గుప్త, కాంగ్రెస్ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు ఇ లాజరస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సి.గురుశేఖర్

బిజెపి దాని అనుకూల పార్టీలను ఓడించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : మేడే స్ఫూర్తితో బిజెపి దాని అనుకూల పార్టీలను ఓడించాలని సిఐటియు జిల్లా నాయకులు సి.గురుశేఖర్ అన్నారు. కరెంట్ ఆఫీస్ స్టోర్ హమాలి యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డేను నిర్వహించారు. సి.చలపతి అధ్యక్షతన కరెంట్ ఆఫీస్ స్టోర్ హమ్మాలి యూనియన్ మేస్త్రి మోహన్ జెండా ఆవిష్కరణ చేశారు. సి. గురుశేఖర్ మాట్లాడుతూ కార్మిక ద్రోహి నరేంద్ర మోడీ వారికి మద్దతిస్తున్న జనసేన తెలుగుదేశం కూటమి, బిజెపికి అంట కాగుతున్న వైసిపి, అభ్యర్థులను ఓడించాలన్నారు. నిత్యం కార్మికుల కోసం ప్రజా సమస్యల కోసం పోరాడే వామపక్ష పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. సిఐటియు స్టోర్ కరెంట్ ఆఫీస్, హమాలి యూనియన్ నాయకులు సూరి రామిరెడ్డి, ఆంజనేయులు, శీను, విజయ్, సురేష్ ,సుధాకర్, నాగరాజు, సుంకన్న, పుల్లన్న పాల్గొన్నారు.

నాపరాయి పరిశ్రమను దగా చేసిన కాటసాని

- టిడిపి అభ్యర్థి బిసి జనార్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

నాపరాయి పరిశ్రమను దగా చేసిన అసమర్థ ఎమ్మెల్యే కాటసానికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్థన్ రెడ్డి బుధవారం అన్నారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె, కోరుమానుపల్లె, అబ్దుల్లాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బిసి జనార్దన్‌రెడ్డి మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నాపారాయి పరిశ్రమకు పాత పద్ధతి అమలు చేస్తుందని హామీఇచ్చారు. కోరుమానుపల్లి ఆంజనేయస్వామి కనెక్టింగ్ రోడ్



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బిసి జనార్ధన్‌రెడ్డి

కూడా వేస్తామని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, విఆర్.లక్ష్మిరెడ్డి, ఓబుల్ రెడ్డి, పులిప్రకాష్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, తెలుగు యువత మండల కార్యదర్శి నంద్యాల ప్రసాద్, మండల అధ్యక్షులు గొంగటి హుస్సేన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ఎస్.రామ్మోహన్ నాయక్, ఓబయ్య, నరసింహారెడ్డి, విశ్వనాథ రెడ్డి, అశ్వత్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, జయలక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

వైసిపి ఫ్యాన్ రెక్కలు ఊడటం ఖాయం

వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రానున్న ఎన్నికల్లో వైసిపి ఫ్యాన్ రెక్కలు ఊడిపోనున్నాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో 5వ వార్డు చిత్తారివీధికి చెందిన శేఖర్, రాము, మెహబూబ్, జొహరాపురం మాబూ సుబాని కాలనీకి చెందిన అల్లాబకాష్, లతీఫ్, వలి, మాలగేరికి చెందిన మాధవస్వామి, పాండు, ఏసు, 6వ వార్డు కమేలా ప్రాంతానికి చెందిన మహిళలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టిజి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో వైసిపి నేతలందరూ తెలుగుదేశం పార్టీలోకి వచ్చేస్తున్నారన్నారు. ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటమి ఖాయమన్నారు. ప్రజలందరూ వైసిపి పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కర్నూలులో ఏ ప్రాంతానికి వెళ్లినా సమస్యలే ఉన్నాయని పేర్కొన్నారు. సరైన వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తారన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉంటున్న తనను ఈసారి ఎన్నికల్లో గెలిపించి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.



కేవలం ఎన్నికల ముందు తమను ముస్లింలకు దూరం చేసేందుకు వైసిపి నేతలు కుట్రలు పన్నుతున్నట్లు చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి సైకిల్ గుర్తుకు ఓటు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్, వెంకటేశ్వర్లు గౌడ్, మెహబూబ్‌బాషా, లలితమ్మ, విజయలక్ష్మి, రాజేష్, తేజ పాల్గొన్నారు.